

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు కొండ్ర శ్రీనివాస్, సిద్ధగోని వెంకటేశ్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సాజీద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు. – ఆర్కేపురం, జనవరి 2



పర్యావరణ పరిరక్షణ తదితర కొటేషన్లతో రూపొందించిన జూట్ బ్యాగులు, క్యాలెండర్‌ను డీజీపీ రవిగుప్తాకు అందజేస్తున్న గిన్నీస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, సామాజిక కార్యకర్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ – మన్సూరాబాద్, జనవరి 2

## సాయిబాబా దేవాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్



ఎల్బీనగర్, జనవరి 2: దక్షిణ షిర్డీగా బాసిల్లుతున్న దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో నిర్వహణ, పనితీరుతో పాటు భక్తులకు అందజేసే అన్నప్రసాదం కూడా నాణ్యతాప్రమాణాలతో అందిస్తున్నందుకు సర్టిఫికెట్ రెన్యూవల్ చేసి అందజేశారు. గతంలోనే ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్‌ను సాయిబాబా ఆలయానికి అందించిన యాజమాన్యం తాజాగా ఆహార నాణ్యతపై తీసుకుంటున్న జాగ్రత్తలను గమనించి మరోసారి సర్టిఫికెట్‌ను రెన్యూవల్ చేసి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గుండా మల్లయ్యకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు లక్ష్మీదుర్గా, శ్యాంకుమార్, రాజశేఖర్, కిరణ్‌కుమార్, శంకర్‌రావు, రవికుమార్, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి



కందుకూరులో మాట్లాడుతున్న డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్

కందుకూరు, జనవరి 2: మాదిగలు అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ తెలిపారు. మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో సంఘం కో-కన్వీనర్ బీమరావ్ చేపట్టిన 24వేల కిలోమీటర్ల పాతయాత్రను లేమూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేండ్లలో రాష్ట్రం మొత్తం పర్యటించి.. మళ్లీ ఇక్కడే ముగిస్తారని తెలిపారు. మహారాజ్‌ల కాలనీలుగా బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏడాదికి 6వేల కిలోమీటర్ల చొప్పున పర్యటిస్తారని వివరించారు. మాదిగలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మాదిగల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కో-ఆర్డినేటర్ అంజయ్య, రవీందర్, జిల్లా కన్వీనర్లు యాదగిరి, సుధాకర్, వెంకటేశ్, వెంకట్, రవిచంద్రన్, రవికాంత్, ఆంజనేయులు, బాల్‌రాజ్, మహిపాల్, నరేందర్, అమరేందర్ పాల్గొన్నారు.



కేసీతండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, ఎంపీవో రవీందర్‌రెడ్డి



అన్నోజిగూడలో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న తాసీల్దార్ గోపాల్, సర్పంచ్ ఇందిరమ్మ దశరథ

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

మహేశ్వరం, జనవరి 2: అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్ తెలిపారు. మంగళవారం కేసీతండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీవో రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేడు మండల వ్యాప్తంగా 2364 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వప్న రవీందర్, మోనియా, లాలు, రెడ్యానాయక్, ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకే ప్రభుత్వ పథకాలు

#### ధనికులు రేషన్ కార్డులు తీసుకోవద్దు

బడంగ్‌పేట, జనవరి 2: ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు పేద ప్రజలకు చేరాలంటే ధనికులు, ప్రజా ప్రతినిధులు తెల్లరేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు తీసుకోకూడదని నాదర్‌గుల్ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేనా తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ వారి రేషన్ కార్డు.. వారి తల్లికి వస్తున్న పింఛన్, ఇతర ప్రభుత్వ పథకాలు తీసుకోవడం లేదని ప్రకటించడంతో తాను కూడా తెల్లరేషన్ కార్డు, ప్రభుత్వ పథకాలు తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్పొరేటర్లు, అన్ని కులాల్లో ఉన్న ధనికులు తీసుకోవద్దని కోరారు. నిజమైన పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు వారికి చెందాలంటే బోగస్ కార్డులు, అర్హులు కాన్ని వారిని గుర్తించి రద్దు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నిర్ణయంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌ను ఆదర్శంగా తీసుకున్నానని తెలిపారు.

### గ్రామ సభలు.. పథకాల అమలుకు దోహదం

కందుకూరు, జనవరి 2 : గ్రామ సభలు ప్రభుత్వ పథకాల అమలుకు దోహదపడుతాయని తాసీల్దార్ గోపాల్ తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మంగళవారం కందుకూరు, అన్నోజిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రమ సభల్లో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేయడానికి గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తిస్తామని చెప్పారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురసాని రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు సురసాని శమంతకమణి, కాకి ఇందిరమ్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, రామకృష్ణ, విద్యుత్ ఏఈ రమేశ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి సురేందర్, వార్డు మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా దన్నారం, మురళీనగర్, మాదాపూరు, బైరాగిగూడ గ్రామాల్లో ఎంపీడీవో వెంకట్‌రాములు గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సాయిలు, శ్రీదేవి, శేఖర్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.





అయోధ్య రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన అక్షింతలను కందుకూరు మండలంలోని వివిధ గ్రామాలు, చంపాపేట డివిజన్‌లోని కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో ఎలిమినేటి ప్రవీణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, భక్తులు పాల్గొన్నారు. – చంపాపేట/కందుకూరు, జనవరి 2



# పొద్దెక్కినా.. పొగమంచే..

నియోజకవర్గంలో రోజురోజుకూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరుగుతున్నది. ఉదయం 9 గంటలైనా పొగమంచు వీడటం లేదు. ప్రజలు చలికి వణుకుతూ పనులు చేసుకుంటున్నారు. వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. – బడంగ్‌పేట, జనవరి 2

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు 1. బి. సుధాకర్ రెడ్డి, తండ్రి బి. రాఘవరెడ్డి, వయస్సు:35 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, R/o. ప్లాట్ నం. 95, వెస్ట్ పార్ట్, DRDL కాలనీ, హస్తినాపురం, కర్మన్‌ఘాట్, ఆర్.ఆర్.జిల్లా మరియు సిహెచ్. సతీష్ కుమార్, తండ్రి సిహెచ్. నారాయణ, వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, R/o. ఇంటి నం. 8-7-98/84/85, ప్లాట్ నం. 45, వెంకటేశ్వరా కాలనీ ఫేజ్-I, హస్తినాపురం, ఆర్.ఆర్.జిల్లా వారు ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్.ఆర్.జిల్లా, సరూర్‌నగర్ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, టీచర్స్ కాలనీ వద్ద గల సర్వే నంబర్ 59లో 304 చదరపు గజాలు లేదా 254.17 చదరపు మీటర్ల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నం.1 మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 8, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి పడమర: ప్లాట్ నం.2 గల ఆస్తికి సంబంధించి లేట్ దొట్టిపోజు లింగస్వామి, తండ్రి డి. వెంకట రమణయ్య న్యాయవారసులు అనగా 1. దొట్టిపోజు నాగలక్ష్మమ్మ (భార్య), 2. దొట్టిపోజు సత్యనారాయణ, 3. దొట్టిపోజు మల్లేశ్వరయ్య మరియు 4. దొట్టిపోజు శివ శంకర్ (కుమా రులు) అందరి నివాసం: ఇంటి నం. 14-351/3, హౌసింగ్ బోర్డ్ కాలనీ, నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారితో అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు విక్రయదారుకు పాక్షిక అమ్మకం ప్రతిఫలం నిమిత్తం కొంత మొత్తం చెల్లించారు.

పైన తెలిపిన ఆస్తిపై ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఏదేని హక్కు, టైటిల్, ప్రయోజనం మరియు ఏదేని క్లెయిమ్ కలిగి ఉంటే వారు ఈ ప్రచురణ తేదీ నుండి (5) రోజులలోగా తమ క్లెయిమ్‌కు మద్దతునిచ్చు సంబంధిత ఒరిజినల్ డాక్యుమెంట్లు అన్నింటితో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేనియెడల నా క్లయింట్ అమ్మకం లావాదేవీ పూర్తిచేయుటకు ముందుకు సాగుతారు మరియు తరువాత ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు.

**మెస్సర్స్ కె. రామమూర్తి, అడ్వకేట్స్**
ఇంటి నం. 8-6-641, ప్లాట్ నం.5/A
సాయిరాం కాలనీ, బి.ఎన్.రెడ్డి నగర్,
వనస్థలిపురం, హైదరాబాద్.
మొబైల్: 9441041932